బంజారాహిల్స్: అంబేడ్కర్ యూనివర్సిటీలో బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్వీకే రెడ్డి, పలువురు డైరెక్టర్లు, డీన్‌లు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ చక్రపాణి మాట్లాడుతూ దేశంలో అణగారిన ప్రజల అభ్యున్నతి, విద్యా వికాసానికి, దేశ సమైక్యత, సమగ్రతకు దిశానిర్దేశం చేసిన మహనీయుల జన్మదినోత్సవాలను పురస్కరించుకుని సామాజిక సాధికారత వారోత్సవాలు నిర్వహించాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ నిర్ణయించిందన్నారు. కార్యక్రమాలు మాజీ ఉపప్రధాని, బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలతో మొదలై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలతో ముగుస్తాయన్నారు. అనేక అసమానతలకు నిలయంగా ఉన్న దేశంలో సమాన అవకాశాల కోసం అణగారిన వర్గాల సాధికారత కోసం కృషి చేసిన మహనీయుల్లో మహాత్మా జ్యోతిబా పూలే, బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అగ్రగణ్యులన్నారు. కార్యక్రమాలు జూబ్లీహిల్స్‌లోని విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయ ప్రాంగణంతో పాటు తెలంగాణలోని విశ్వవిద్యాలయ ప్రాంతీయ కేంద్రాల్లో కూడా జరుగుతాయని ఆయన వివరించారు.

06/04/2025 | Hyderabad (Hyderabad) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

అంబేడ్కర్ వర్సిటిలో సామాజిక సాధికారత ఉత్సవాలు

జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల్లో వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి



అంబేడ్కర్ వర్సిటీలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ ప్రొ. చక్రపాణి, ప్రొఫెసర్లు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): బాబూ జగ్జీవన్‌రామ్ జయంత్యుత్సవాలను పురస్కరించుకొని అంబేడ్కర్ వర్సిటీలో సామాజిక సాధికారత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డా.బి.ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని అంబేడ్కర్ యూనివర్సిటీలో శనివారం మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకు జూబ్లీహిల్స్‌లో ఉన్న విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయ ప్రాంగణంతో పాటు తెలంగాణలోని విశ్వవిద్యాలయ ప్రాంతీయ కేంద్రాల్లో మహనీయుల జయంతులు, ఉపన్యాసాలు, చర్చాగోష్ఠులు, సదస్సులు, సాహిత్య సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ప్రొ.పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్వీకే రెడ్డి, పలువురు డైరెక్టర్లు, డీన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలను నెరవేరుద్దాం

● జేఎన్‌టీయూ వీసీ

మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ సమానత్వం కోసం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడారని, ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జేఎన్‌టీయూ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్‌రెడ్డి విద్యార్థులకు, ఆచార్యులకు పిలుపునిచ్చారు. జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని శనివారం వర్సిటీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వీసీ పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, రెక్టార్ విజయకుమార్ రెడ్డి, వివిధ విభాగాల డైరెక్టర్లు, అనుబంధ కాలేజీల ప్రిన్సిపాళ్లు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ కృషి



నివాళులర్పిస్తున్న చక్రపాణి తదితరులు

ఫిల్మ్‌నగర్: డా.బి.ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం 'బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం - అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన కృషి' అనే అంశంపై ఉపన్యాసం నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జగ్జీవన్‌రామ్ సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ సివిల్ సర్వీసెస్ అకాడమి డైరెక్టర్ డా.నాగేశ్వర్‌రావు, ప్రొ.జి.పుష్పా చక్రపాణి పాల్గొన్నారు.

Date : 09/04/2025 EditionName : GREATER HYDERABAD PageNo : 06

సూర్య
www.suryaa.com
09 Apr 2025 - Page 6

అణగారిన వర్గాల కోసమే బాబు జగ్జీవన్ రామ్ జీవితం : డా. కొండా నాగేశ్వర్ రావు

● అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బాబు జగ్జీవన్ రామ్ జీవితంపై ఉపన్యాసం ● వర్సిటీలో కొనసాగుతున్న సామాజిక సాధికారత ఉత్సవాలు





హైదరాబాద్, మేజర్ న్యూస్,(సిటీ ప్రతినిధి): డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లో భారత్ మాజీ ఉపప్రధాన మంత్రి బాబుజగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం విశ్వవిద్యాలయం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ జీవితం – అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన కృషి అనే అంశంపై ఉపన్యాసాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులు, గౌరవం కోసం పోరాటానికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా చిరస్మరణీయుడని ఆయన కొనియాడారు. సమ సమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి దోహదపడటమే కాకుండా దళిత సమాజ సాధికారత, అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన దార్శనిక నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం భవిష్యత్ తరాలకు మార్గదర్శనంగా నిలిచిందని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఉస్మానియా విశ్వవిద్యాలయ సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ డా.కొండ నాగేశ్వర్ రావు పాల్గొని మాట్లాడుతూ భారతీయ సమాజంలోని అణగారిన వర్గాలకు, ముఖ్యంగా దళితులకు, గొప్ప నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. రాజకీయాలు, విద్య, సామాజిక సంస్కరణలు, ఆర్థిక సాధికారతలో ఆయన చేసిన కృషి భారతదేశంలోని అణగారిన వర్గాల వురోగతి కి మార్గాలను సృష్టించిందని వివరించారు. దళితులు, ఇతర అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చే అనేక నిర్దయాత్మక విధానాల ను చట్టపరంగా అందించి వాళ్ళ హక్కులు కాపాడారని తెలిపారు. అంకితభావంతో దళితుల హక్కుల కోసం పోరాటమే కాకుండా సమకాలీన భారతదేశంలో ప్రతిధ్వనించే సామాజిక న్యాయం, వారసత్వాన్ని కూడా నిర్మించారని, దేశంలో అంటరానితంపై పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.వుష్పా చక్రపాణి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డా. అంబేద్కర్, మహాత్మా ఫులే సిద్ధాంతాలు ఆచరనీయమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి వాళ్ళు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమం లో విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్ర అధికారి ప్రొ.బి. శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ సెల్ ఇంచార్జ్ డా. బనోత్ ధర్మా, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు. అంతకు ముందు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి వుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అంబేద్కర్ వర్సిటీలో క్రీడా పోటీలను ప్రారంభించిన వీసీ ప్రొ. చక్రపాణి భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవల్లో భాగంగా డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో నిర్వహించనున్నసాంస్కృతిక, క్రీడా వేడుకలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.ఘంటాచక్రపాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు . ఉద్యోగుల్లో మానసిక ప్రశాంతత, శారీరక ధారుడ్యం చాలా అవసరమని, దీన్ని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే విశ్వవిద్యాలయ ప్రాంగణం లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రొ. చక్రపాణి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్. విజయ కృష్ణారెడ్డి; అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.వుష్పా చక్రపాణి; క్రీడా కమిటీ చైర్మన్ ప్రొ.జి.దయాకర్, నాన్ టీచింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎండీ హబీబుద్దీన్; నాన్ టీచింగ్ అసోసియేషన్ సభ్యుడు వెంకట పిచ్చయ్య అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, బోధన భోదనేతర సిబ్బంది, ఇతర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాక్షి

బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం అణగారిన వర్గాలకే అంకితం

బంజారాహిల్స్: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో భారత్ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 'బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం –అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన కృషి' అనే అంశంపై ప్రసంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాబూ జగ్జీవన్‌రామ్ సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులు, గౌరవం కోసం పోరాటానికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా చిరస్మరణీయుడని కొనియాడారు. సమ సమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం భవిష్యత్తు తరాలకు మార్గదర్శనంగా నిలిచిందన్నారు. ప్రధాన వక్తగా ఉస్మానియా విశ్వవిద్యాలయ సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ కొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ... భారతీయ సమాజంలోని అణగారిన వర్గాలకు, ముఖ్యంగా దళితులకు, గొప్ప నాయకుడు జగ్జీవన్‌రామ్ అన్నారు. విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ పుష్పా చక్రపాణి, పరీక్షల నియంత్రణ అధికారి శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్‌ఛార్జి బానోత్ ధర్మా తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వీసీ ఘంటా చక్రపాణి, కొండ నాగేశ్వరరావు తదితరులు

క్రీడా పోటీలను ప్రారంభించిన వీసీ చక్రపాణి...

భారతరత్న బాబా సాహెబ్ అంబేడ్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సాంస్కృతిక, క్రీడా వేడుకలను వీసీ ఘంటా చక్రపాణి ప్రారంభించారు. ఉద్యోగుల్లో మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యం చాలా అవసరమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని త్వరలోనే విశ్వవిద్యాలయ ప్రాంగణంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేయనున్నట్లు చక్రపాణి ప్రకటించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎల్.విజయకృష్ణరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ పుష్పా చక్రపాణి, క్రీడా కమిటీ చైర్మన్ దయాకర్, నాన్ టీచింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం.డి.హబీబుద్దీన్, నాన్ టీచింగ్ అసోసియేషన్ సభ్యుడు వెంకట పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

09/04/2025 | Hyderabad(Khairtabad) | Page : 9
Source : https://epaper.sakshi.com/

हिन्दी मिलाप

जगजीवन राम ने वंचित समुदायों की उन्नति हेतु तैयार किए रास्ते : डॉ. नागेश्वर राव

हैदराबाद, 8 अप्रैल-(मिलाप ब्यूरो) डॉ. बीआर अंबेडकर मुक्त विश्वविद्यालय में आज देश के पूर्व उप-प्रधानमंत्री बाबू जगजीवन राम पर व्याख्यान सत्र का आयोजन किया गया। अवसर पर उस्मानिया विश्वविद्यालय के सिविल सेवा अकादमी के निदेशक डॉ. कोंडा नागेश्वर राव ने मुख्य वक्ता के रूप में बाबू जगजीवन राम के जीवन और योगदान से जुड़े विषय पर विचार रखे।

डॉ. बीआर अंबेडकर मुक्त विश्वविद्यालय के कुलपति प्रो. घंटा चक्रपाणि ने कार्यक्रम को संबोधित करते हुए बाबू जगजीवन राम को सामाजिक न्याय के प्रणेता और एक ऐसे नेता के रूप में याद किया जाता है, जिन्होंने अपना जीवन शोषितों के अधिकारों और सम्मान के लिए समर्पित कर दिया। उनका जीवन लचीलेपन और अधिक समतामूलक समाज की खोज का परिचायक है। उन्होंने कहा बाबू जगजीवन राम का योगदान सामाजिक न्याय, समानता और जाति आधारित भेदभाव के उन्मूलन हेतु समर्पित नेताओं तथा कार्यकर्ताओं की भावी पीढ़ियों को प्रेरित करता रहेगा। बाबू जगजीवन राम एक दूरदर्शी नेता भी थे, जिन्होंने न केवल भारत की आजादी में योगदान दिया, बल्कि दलित समुदाय के सशक्तिकरण और उत्थान के लिए अथक प्रयास किया।



अंबेडकर विश्वविद्यालय में पूर्व उप-प्रधानमंत्री बाबू जगजीवन राम के जीवन पर आयोजित व्याख्यान का दृश्य।

डॉ. कोंडा नागेश्वर राव ने कहा कि बाबू जगजीवन राम ने भारतीय समाज के हाशिए पर पड़े वर्ग विशेषकर दलितों के लिए संघर्ष किया। राजनीति, शिक्षा, सामाजिक सुधार और आर्थिक सशक्तीकरण के क्षेत्र में उनके योगदान ने देश में हाशिए पर पड़े वंचित समुदायों की उन्नति के लिए रास्ते तैयार किए। बाबू जगजीवनराम ने कई सकारात्मक कार्रवाई नीतियों और कानूनी सुरक्षा की नींव रखी, जिनसे आज भी दलितों और अन्य पिछड़े वर्गों को लाभ मिल रहा है। उन्होंने समर्पित प्रयासों के माध्यम से न केवल दलितों के अधिकारों के लिए संघर्ष किया, बल्कि समकालीन भारत के लिए सामाजिक न्याय की विरासत बनाई। विश्वविद्यालय की निदेशक (शैक्षणिक) प्रो. जी. पुष्पा चक्रपाणि ने समारोह की अध्यक्षता करते हुए कहा कि बाबू जगजीवन राम, डॉ. अंबेडकर और महात्मा फूले के आदर्श व्यावहारिक हैं। समाज के प्रति उनका योगदान सराहनीय तथा अनुकरणीय है। अवसर पर परीक्षा नियंत्रक प्रो. बी. श्रीनिवास, एससी-एसटी सेल के संपर्क अधिकारी डॉ. डी. बनोथ, विभिन्न विभागों के निदेशक, डीन, शाखा प्रमुख, शैक्षणिक व गैर-शैक्षणिक कर्मचारी, सेवा संघों के प्रतिनिधि सहित अन्य उपस्थित थे।

Hindi Milap Edition
Apr 09, 2025 Page No. 14
Powered by: erelego.com

ABN ఆంధ్రజ్యోతి

సామాజిక న్యాయానికి బీసీ కులగణన అవసరం

● ఢిల్లీ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగ విశ్రాంత ప్రొ.తిరుమలి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): అణగారిన వర్గాలను కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయికి లీనంకొచ్చే జాతీయ వాదాన్ని మహాత్మాజ్యోతిరావు ఫూలే నడిపారని ఢిల్లీ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగ విశ్రాంత ప్రొ.ఎ.తిరుమలి అన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీసీ కులగణన- సాధికారిత అంశంపై ప్రొ. తిరుమలి ఉపన్యసిస్తూ భారతదేశంలో సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధిని సాధించడంలో బీసీ కులగణన అవసరమని అన్నారు. ఇది సాధికారత, సమానత్వం, సరిదిద్దబడిన చారిత్రక తప్పులను, మరింత సమ్మిళిత భవిష్యత్తును సృష్టించే విధానాలకు వీలుగా వేస్తుందన్నారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.మంటా చక్రపాణి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో విద్య, వికాసానికి తొలి బీజం వేసిన వ్యక్తి ఫూలే అని అన్నారు. ఈఎంఆర్ఎస్ డైరెక్టర్ ప్రొ.పద్మాజం శ్రీనివాస్ మాట్లాడుతూ డా.అంబేద్కర్, మహాత్మాఫూలే సిద్ధాంతాలు ఆచరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి, బీసీ సెల్ కో-ఆర్డినేటర్ డా. రమాదేవి, డీన్స్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.



ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ప్రొ.మంటా చక్రపాణి, ప్రొ. తిరుమలి



జేఎన్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఫూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కమిషనర్ ఇంబంరిది

అణగారిన వర్గాల శ్రేయస్సుకు అవిశ్రాంతం పోరాటం

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): అణగారిన వర్గాల హక్కులు, మహిళోద్ధరణ, కుల వ్యవస్థ నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం అవిశ్రాంతంగా పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఫూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా.జి.ముకుందరెడ్డి, డీఆర్వో వెంకటాచారి, ఆర్డీవో సాయిరాం, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

12/04/2025 | HYDERABAD MAIN I(Hyderabad Main_I) | Page : 10
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net



డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక ఉప కులపతి ఆచార్య ఘంట చక్రపాణి తదితరులు

Date : 12/04/2025 EditionName : GREATER HYDERABAD PageNo : 14

हिन्दी मिलाप

सामाजिक न्याय और समग्र विकास हेतु जाति जनगणना जरूरी : प्रो. थिरुमाली



डॉ. बी.आर. अंबेडकर मुक्त विश्वविद्यालय में आयोजित सामाजिक अधिकारिता महोत्सव में उपस्थित प्रो. आई. तिरुमाली व अन्य।

हैदराबाद, 11 अप्रैल-(मिलाप ब्यूरो) डॉ. बी.आर. अंबेडकर मुक्त विश्वविद्यालय में आज महात्मा ज्योतिराव फूले की जयंती के उपलक्ष्य में सामाजिक अधिकारिता महोत्सव का आयोजन किया गया। अवसर पर बीसी जाति जनगणना और सशक्तिकरण विषयक व्याख्यान सत्र में दिल्ली विश्वविद्यालय के इतिहास विभाग से सेवानिवृत्त प्रो. आई. तिरुमाली ने मुख्य वक्ता के रूप में भाग लिया। उन्होंने देश में सामाजिक न्याय तथा समग्र विकास हेतु पिछड़ा वर्ग जाति जनगणना को आवश्यक बताया।

उन्होंने कहा कि महात्मा ज्योतिराव फूले ने शोषित समुदायों को निचले स्तर से उच्च स्तर पर लाने की राष्ट्रवादी विचारधारा का बीड़ा उठाया था। राजनीतिक दलों में जाति के आधार पर चुनाव टिकट आवंटन की व्यवस्था उभर कर सामने आई है। सशक्तिकरण को वास्तव में साकार करने के लिए वंचित समुदायों हेतु समावेशी, न्यायसंगत और परिवर्तनकारी नीतियाँ बनाने के लिए जनगणना परिणामों का उपयोग करना आवश्यक है। उन्होंने कहा कि भारत में सामाजिक न्याय और समावेशी विकास प्राप्त करने के लिए बीसी जाति जनगणना महत्वपूर्ण कदम है।

तिरुमाली ने कहा कि पिछड़ा वर्ग जाति जनगणना केवल संख्याओं के बारे में नहीं है। यह उन नीतियों की नींव रखती है, जो सशक्तिकरण, समानता तथा ऐतिहासिक गलतियों को सुधारने को बढ़ावा देती है, जो अधिक समावेशी भविष्य का निर्माण करती हैं। उन्होंने कहा कि यदि भारत को वास्तविक प्रगति हासिल करनी है, तो सामाजिक संरचना की वास्तविकताओं को पहचानकर उनका समाधान करना होगा। उन्होंने कहा कि पिछड़ा वर्ग जाति जनगणना का कार्यान्वयन राजनीतिक, सामाजिक और तार्किक चुनौतियों पर काबू पाने पर निर्भर करेगा।

अंबेडकर विश्वविद्यालय के कुलपति प्रो. घंटा चक्रपाणि ने कहा कि महात्मा ज्योतिराव फूले वह व्यक्ति थे, जिन्होंने भारत के इतिहास में शिक्षा के विकास का पहला बीज बोया था। ईएमआरआरसी के निदेशक प्रो. वडुनम श्रीनिवास ने कहा कि डा. अंबेडकर और महात्मा फूले के सिद्धांत आज भी व्यावहारिक हैं।

अवसर पर शैक्षणिक निदेशक प्रो. जी. पुष्पा चक्रपाणि, प्रो. वडम श्रीनिवास, डॉ. डी. भनोत, प्रो. ई. सुधा रानी, विभिन्न विभागों के निदेशक, डीन, विभागाध्यक्ष, शैक्षणिक तथा गैर-शैक्षणिक कर्मचारी, विभिन्न सेवा संघों के प्रतिनिधि व अन्य उपस्थित थे।

Hindi Milap Edition
Apr 12, 2025 Page No. 4
Powered by: erelego.com

సూర్య
www.suryaa.com
12 Apr 2025 - Page 6

బహుముఖ ప్రజ్ఞాశాలి డా. బి. ఆర్. అంబేద్కర్,

అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న సామాజిక సాధికారత ఉత్సవాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో సామాజిక సాధికారత ఉత్సవంలో భాగంగా డా. బి. ఆర్. అంబేద్కర్: బహుముఖ ప్రజ్ఞాశాలి అనే అంశంపై వంహిళా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలుగా పాల్గొన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఆంధ్రప్రదేశ్) చరిత్ర విభాగ ఆచార్యులు ప్రొ. చల్లపల్లి స్వరూపా రాణి మాట్లాడుతూ, జాతీయ ఉద్యమంలోను అణగారిన కులాలను దూరంగా పెట్టారని అన్నారు. స్వాతంత్రం అనంతరం అణగారిన కులాలను దేశ ద్రోహులుగా ముద్రించి, పాలేర్లుగా మార్చుకున్నారని పేర్కొన్నారు. కుల రహిత సమాజానికి వివిధ ప్రాంతాల్లో అనేక మంది సంఘ సంస్కర్తలు కృషిచేసారన్నారు. సామాజిక సమానత్వమే అనలైన స్వతంత్రమని అంబేద్కర్ పేర్కొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి విక్రాంత అదనపు కార్యదర్శి, రచయిత జూపాక సుభద్ర అంబేద్కర్ హిందూ కోడ్ అనే అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ, సతీ సహగమనం నేపథ్యం ప్రస్తావిస్తూ హిందూ స్త్రీలపై జరిగే దురాగతాలను, నాలుగు గోడలకు పరితమైన స్త్రీల అభ్యున్నతికే హిందూ కోడ్ ను రూపొందించారని అన్నారు. కులవ్యవస్థలోని దురాగతులను నిర్మూలించాలని అంబేద్కర్ సూచించారని పేర్కొన్నారు. దళిత స్త్రీ శక్తి (హైదరాబాద్) జాతీయ కన్వీనర్ రూన్సీ గద్దం మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ విలువలు అనే అంశంపై మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు క్షీణించాయని అన్నారు. సమానత్వంపై అంబేద్కర్ ప్రత్యేక ధ్యాయిష్టి పెట్టారని చెప్పారు. బలమైన రాజ్యాంగం ఉన్నప్పటికీ సరిగా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుల, మత, లింగపరమైన అసమానతలు తొలగాలని ఆమె సూచించారు. 'నమ్మిత నాయకారాధన అనే అంశంపై ప్రజాస్వామిక రచయితల వేదిక కార్యదర్శి డా. కే. ఎన్. మల్లేశ్వరి మాట్లాడుతూ నాయకారాధన సరికాదని అంబేద్కర్ చెప్పారని పేర్కొన్నారు. ప్రశ్నే ఆయుధం అని, తర్క, తాత్విక వివరణలు చెప్పారని గుర్తు చేసారు.సాహితివేత్త, రచయిత్ర, కేంద్ర సాహిత్య యువ వురస్కార అవార్డు గ్రహీత ఎండ్లూరి మానస మాట్లాడుతూ, ప్రస్తుతం లింగపరంగా, కులపరంగా,ఆర్థికంగా వివక్షతను దళిత స్త్రీలు ఎదుర్కుంటున్నారని అన్నారు.కుల మత రహితంగా స్త్రీలు ఐకమత్యం తో సమాజంలో వివక్షను నిర్మూలించాలని పిలువనిచ్చారు. భారత రాజ్యాంగం రచన చరిత్ర వూర్వాపరాలు అనే అంశంపై రచయిత్ర జాజుల గౌరి మాట్లాడుతూ స్వతంత్ర భారతంలో రాజకీయంగా డా. అంబేద్కర్ అనేక సమస్యలను ఎదుర్కొన్నారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ అక్షరాలను గుర్తించే రాజ్యాంగ రచనకు ఎంపిక చేసారని గుర్తుచేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.వుప్పొ చక్రపాణి; మాట్లాడుతూ డా. అంబేద్కర్, మహాత్మా ఫులే సిద్ధాంతాలు ఆచరనీయమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి వాళ్ళు చేసిన కృషిని కొనియాడారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళల విభాగ డీన్ ప్రొ.కె.రాణి రజిత మధురి, సికా డైరెక్టర్ ప్రొ. కె. శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగ సంఘాల నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు. సాహిత్య సమ్మేళనం : డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో సామాజిక సాధికారత ఉత్సవంలో భాగంగా గురువారం సాయంత్రం విశ్వవిద్యాలయ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం (జ్ఞాన వనం) లో సాహిత్య సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి, విశిష్ట అతిథిగా ఆచార్య పిల్లలమర్రి రాములు, గౌరవ అతిథిగా ఆచార్య జి. వుప్పొ చక్రపాణి, రిజిస్ట్రార్ డా. ఎల్విక్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. సభాధ్యక్షురాలుగా తెలుగు శాఖ ఆచార్యులు ఎన్. రజిని వ్యవహరించారు. సాహిత్య సమ్మేళనంలో ప్రత్యేక ఆహ్వానితులుగా యాకూబ్, డా. ఏనుగు నరసింహా రెడ్డి,తగుళ్ళ గోపాల్, ఆచార్య శిఖామణి,డా. కోయి కోటేశ్వర రావు, దర్భశయనం శ్రీనివాసాచార్య, వనపట్ల సుబ్బయ్య, గుడిపల్లి నిరంజన్, శ్రీనిధి, షాజహాన, డా. పసునూరి రవీందర్, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్,డా. తిరునగరి శ్రీనివాస్, అరుణాంక్ లతా, నరేమ్మమార్ సూఫీ, రజనీ కులకుర్ని, దొంతం చరణ్, రమేష్ కార్తీక్ నాయక్, డా. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

వివక్షపై మరిన్ని అధ్యయనాలు అవసరం

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్‌లోని డా. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా ప్రొ. జి.రామ్‌రెడ్డి సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం శనివారం నిర్వహించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు, ద్రావిడ విశ్వవిద్యాలయ మాజీ ఉప కులపతి ప్రొ. కె.ఎస్.చలం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న వివక్షపై మరిన్ని అధ్యయనాలు జరగాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఆయా వర్గాలపై జరుగుతున్న వివక్షతలపై అంబేద్కర్ అధ్యయనం చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్రం, చరిత్ర విభాగ ప్రొ.భంగ్య భూక్య 'ఆదివాసీ ప్రశ్న-అంబేద్కర్' అనే అంశంపై మాట్లాడారు. కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర విభాగ ఆచార్యులు ప్రొ. గుమ్మడి శ్రీదేవి అంబేద్కర్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్వీ కేరెడ్డి పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన ఆచార్యులు

Date : 13/04/2025 EditionName : GREATER HYDERABAD PageNo : 10

సాక్షి

కుల వివక్షపై మరిన్ని అధ్యయనాలు జరగాలి

రౌండ్‌ టేబుల్‌ సమావేశంలో ప్రొఫెసర్‌ కేఎస్‌ చలం

బంజారాహిల్స్‌: అణగారిన వర్గాలపై కొనసాగుతున్న కుల వివక్షపై మరిన్ని అధ్యయనాలు జరగాల్సిన అవసరం ఉందని యూనియన్‌ పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌ మాజీ సభ్యుడు, ద్రావిడ విశ్వవిద్యాలయ మాజీ ఉప కులపతి కేఎస్‌ చలం అన్నారు. డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ 134వ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సామాజిక సాధికారత'ఉత్సవాల్లో భాగంగా ప్రొఫెసర్‌ జి.రాంరెడ్డి సెంటర్‌ ఫర్‌ రీసెర్చ్‌ అండ్‌ డెవలప్‌మెంట్‌ ఆధ్వర్యంలో శనివారం 'అంబేడ్కర్‌, భారతీయ సమాజంలో విభజన'అనే అంశంపై రౌండ్‌టేబుల్‌ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కులాలవారీ జనాభా లెక్కల కోసం కులగణన అవసరమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఆయా వర్గాలపై జరుగుతున్న వివక్షతలపై అంబేడ్కర్‌ విస్తృతంగా అధ్యయనం చేశారని పేర్కొన్నారు. హైదరాబాద్‌ కేంద్రీయ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్రాల చరిత్ర విభాగ ప్రొఫెసర్‌ భంగ్యా భూక్య 'ఆదివాసీ ప్రశ్న–అంబేడ్కర్‌'అనే అంశంపై ప్రసంగించారు. 'వర్ణ వ్యవస్థకు బయట ఉన్నవారే నిజమైన స్వతంత్ర భారతీయులు'అని అంబేడ్కర్‌ అన్నారని గుర్తుచేశారు. హిందూ వర్ణ వ్యవస్థలో ఆదివాసీలకు సరైన స్థానం లేకపోవడంతో భయం భయంగా వేర్వేరు సామూహాలుగా దూరంగా ఉన్నారని చెప్పారు. హైదరాబాద్‌ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర విభాగ ఆచార్యులు గుమ్మడి శ్రీదేవి 'విభజన, కార్మిక మార్కెట్‌ వివక్షత'అనే అంశంపై మాట్లాడుతూ కులం, లింగం, మతం ఆధారంగా సమాజాన్ని చీల్చడం, కార్మిక మార్కెట్‌లో తక్కువ వేతనాలు, అవకాశాల్లో తేడాలు, ఉద్యోగ భద్రత లేమి వంటి రూపాల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్‌ శ్రీపతి రాముడు, మౌలానా ఆజాద్‌ జాతీయ ఉర్దూ విశ్వ విద్యాలయం హిందీ విభాగాధిపతి రత్నాకర్‌, వోక్సన్‌ విశ్వవిద్యాలయ స్కూల్‌ ఆఫ్‌ లిబరల్‌ ఆర్ట్స్‌ అధ్యాపకులు డాక్టర్‌ సౌజన్య తమలపాకుల, రచయిత్రి షాలిన్‌ మరియా లారెన్స్‌, విశ్వవిద్యాలయ జీఆర్‌సీఆర్‌డీ డైరెక్టర్‌ సుధారాణి, రిజిస్ట్రార్‌ ఎల్వీకే రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



'సామాజిక సాధికారత'ఉత్సవాల్లో పాల్గొన్న కేఎస్‌ చలం తదితరులు

13/04/2025 | Hyderabad (Hyderabad) | Page : 10
Source : https://epaper.sakshi.com/

సూర్య
www.suryaa.com
13 Apr 2025 - Page 9

అణగారిన వర్గాల వివక్షపై మరిన్ని అధ్యయనాలు జరగాలి : ప్రొ.కె. యస్. చలం

అంబేద్కర్ వర్సిటీలో భారతీయ సమాజంలో విభజన : అంబేద్కర్ దృక్కోణంపై ఉపన్యాసంలో పాల్గొన్న ప్రముఖులు

వర్సిటీలో కొనసాగుతున్న సామాజిక సాధికారత ఉత్సవాలు







హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి : డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సామాజిక సాధికారత ఉత్సవాలో భాగంగా, ప్రొ.జి రామ్ రెడ్డి సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో అంబేద్కర్, భారతీయ సమాజంలో విభజన అనే అంశంపై రౌండ్ టేబుల్ సదస్సును శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు, ద్రావిడ విశ్వవిద్యాలయం (ఆంధ్రప్రదేశ్ -కుప్పం) మాజీ ఉపకులపతి ప్రొ.కె. ఎస్. చలం (ఆన్‌లైన్లో) ముఖ్య అతిథిగా పాల్గొని రౌండ్ టేబుల్ సదస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలపై జరుగుతున్న వివక్షపై మరిన్ని అధ్యాయనాలు జరగాలన్నారు. సమాజంలోని జనాభా, ఎవరు ఎంత శాతం అనే అంశంపై కుల గణన అవసరమని పేర్కొన్నారు. అంబేద్కర్ పై కొన్ని పరిశోధనలు జరిగినా తగినంత గుర్తింపు రాలేదన్నారు. దళిత, ఆదివాసీ, కొన్ని కులాల్లో వారి వారి సొంత వ్యవస్థలే ఉన్నాయని, వారి వారి మధ్య కూడా వివక్షత ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఆయా వర్గాలపై జరుగుతున్న వివక్షతలపై అంబేద్కర్ అధ్యయనాలు చేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్రాల చరిత్ర విభాగ ప్రొ. భంగ్య భూక్య ఆదివాసీ ప్రశ్న–అంబేద్కర్ అనే అంశంపై మాట్లాడుతూ జాతి వ్యవస్థ గురించి వర్ణ వ్యవస్థకు బయట ఉన్నవారే నిజమైన స్వతంత్ర భారతీయులని అంబేద్కర్ అన్నారని గుర్తు చేసారు. హిందూ ధర్మవ వర్ణ వ్యవస్థలో ఆదివాసీలకు సరైన స్థానం లేకపోవడం తో భయం భయంగా వేర్వేరు సమూహాలుగా దూరంగా ఉన్నారని చెప్పారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర విభాగ ఆచార్యులు ప్రొ. గుమ్మడి శ్రీదేవి విభజన, కార్మిక మార్కెట్ వివక్షత అనే అంశంపై మాట్లాడారు. ఆమె విభజన, కులం, లింగం, మతం ఆధారంగా సమాజాన్ని చీల్చడం, కార్మిక మార్కెట్లో తక్కువ వేతనాలు, అవకాశాల్లో తేడాలు, ఉద్యోగ భద్రత లోపం వంటి రూపాల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాల య సామాజిక మానవీయుంవు, సమ్మిళిత విధానల అధ్యయన కేంద్రం విభాగాధిపతి ప్రొ. శ్రీపతి రాముడు రాజ్యాంగ, సామాజిక అంతర విభజన అనే అంశంపై మాట్లాడుతూ రాజ్యాంగం సామాజిక విభజనను చెరిపివేయడానికి ఒక సాధనం కావాలని, కానీ అది సామాజిక మార్పు లేకుండా పనిచేయదని అన్నారు. మహిళా, దళిత, మైనారిటీ అన్ని వర్గాలకు రాజ్యాంగం ద్వార సమాన అవకాశాలు కల్పించారన్నారు. కార్యక్రమంలో వక్తలుగా మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం హిందీ విభాగాధిపతి ప్రొ.జి.వి.రత్నాకర్ అంబేద్కర్ సాహిత్యం: ఖండన అనే అంశంపై ప్రసంగించారు. వోక్సన్ విశ్వవిద్యాలయ (హైదరాబాద్) స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ అధ్యాపకుల డా. సౌజన్య తమలపాకుల కులం, లింగం – సైద్ధాంతిక చట్రం ఖండన అనే అంశంపై ఉపన్యాసం చేశారు. రచయిత్రి, కాలమిస్ట్, ఇంటర్నెక్షనల్ ఫెమినిస్ట్ (తమిళనాడు) ప్రొ.షాలిన్ మరియా లారెన్స్ జాతి, తరగతి, లింగం డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ ఉద్యమంలో ఇంటర్నెక్షనాలిటీ, మార్గదర్శకత్వం అనే అంశంపై ప్రసంగించారు. కులాంతర వివాహాలు, పోక్సో చట్టం దుర్వినియోగం తదితర అంశాలను ప్రస్తావించారు, వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ జి.ఆర్.సి.ఆర్.డి డైరెక్టర్ ప్రొ.ఇ.సుధారాణి మాట్లాడుతూ రాజ్యంగా నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ భారతీయ సమాజం లోని విభజనలన్నింటినీ శక్తిగా పరీక్షించి, వాటిని పోగొట్టడానికి స్వాతంత్ర్యం, సమానత్వం, బంధుత్వం అనే సూత్రాల్ని ప్రతిపాదించారు. వారి అభిప్రాయాలు, సామాజిక చైతన్యం ప్రస్తుత సమాజంలో ఇంకా స్ఫూర్తిగా ఉన్నయన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.ఎల్విజెి రెడ్డి పాల్గొని మాట్లాడారు. అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగ సంఘాల నేతలు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

ప్రపంచవ్యాప్తంగా అంబేడ్కర్ విశ్వవిద్యాలయ విద్యార్థులు



మాట్లాడుతున్న వీసీ చక్రపాణి

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్‌లోని డా. బి. ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా విశ్వవిద్యాలయ గ్లోబల్ అలుమ్నిమీట్ శనివారం నిర్వహించారు. వీసీ ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ప్రతిభతో సమాజాభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో పదివేల మంది పూర్వ విద్యార్థులతో సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ వీసీ ప్రొ. సూర్య ధనంజయ్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్, ఎండీ బలరామ్, అకడమిక్ డైరెక్టర్ ప్రొ. జి. పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ డా. యల్. విజయకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Date : 13/04/2025 EditionName : GREATER HYDERABAD PageNo : 11

ABN ఆంధ్రజ్యోతి

వర్సిటీకి, సమాజానికి పూర్వ విద్యార్థులు అనుసంధానకర్తలు

- వీసీ, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి
- అంబేడ్కర్ వర్సిటీలో ప్రపంచ పూర్వ విద్యార్థుల సదస్సు



పూర్వవిద్యార్థుల సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, బలరాం, ప్రొఫెసర్ సూర్య ధనుంజయ తదితరులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయానికి, సమాజానికి పూర్వ విద్యార్థులు అనుసంధానకర్తలని అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అన్నారు. డా.బి.ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం(ఏఏఏ ఓయూ) ఆధ్వర్యంలో సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా ప్రపంచ పూర్వ విద్యార్థుల సదస్సు (యూనివర్సిటీ గ్లోబల్ అలూమ్ని మీట్) శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని, పూర్వ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభతో సమాజాభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ సూర్య ధనంజయ మాట్లాడుతూ ఓ మారుమూల తండా నుంచి వచ్చిన తనను అంబేడ్కర్ యూనివర్సిటీ అమ్మలా ఆదరించిందని పేర్కొంటూ కన్నీటి పర్యంతమయ్యారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ఆటో నడుపుకునే తనకు ఈ యూనివర్సిటీ కొత్త జీవితాన్ని ఇచ్చిందన్నారు. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కట్టా హైమావతి, గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (ఆంధ్రప్రదేశ్) సెంట్రల్ కమిషనర్ సాధు నర్సింహారెడ్డి, సైబరాబాద్ (శంషాబాద్ ట్రాఫిక్ డివిజన్) అసిస్టెంట్ కమిషనర్ నాగభూషణం, తదితరులు పాల్గొని వర్సిటీలోని జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్, డా.ఎల్.విజయ కృష్ణారెడ్డి, విశ్వవిద్యాలయ యాజీనీ డెబ్ డైరెక్టర్ ప్రొ.పల్లవీ కాబ్డే, పూర్వ విద్యార్థుల సంఘం నోడల్ అధికారి డా. బానోత్ ధర్మా తదితరులు పాల్గొన్నారు.

13/04/2025 | HYDERABAD MAIN I(Hyderabad Main_I) | Page : 8
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ జీవితాన్నిచ్చింది

ప్రపంచ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సింగరేణి సీఎండీ బలరాం

బంజారాహిల్స్ (హైదరాబాద్): ఆటో నడుపుకుంటూ ఉన్న తనకు అంబేడ్కర్ వర్సిటీ కొత్త జీవితాన్ని ఇచ్చిందని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరాం అన్నారు. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం (ఏఏఏఓయూ) ఆధ్వర్యంలో శనివారం విశ్వవిద్యాలయ గ్లోబల్ అలుమ్ని మీట్ (ప్రపంచ పూర్వ విద్యార్థుల సదస్సు) నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం తన అనుభవాలను పంచుకున్నారు. అనంతరం వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ అంబేడ్కర్ వర్సిటీ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని, పూర్వ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభతో సమాజాభివృద్ధికి పాటు పడుతున్నారని తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వీసీ సూర్య ధనంజయ్ మాట్లాడుతూ ఓ మారు మూల తండా నుంచి వచ్చిన తనను అంబేడ్కర్ వర్సిటీ అమ్మలా ఆదరించిందని పేర్కొంటూ కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కట్టా హైమావతి, గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (ఆంధ్రప్రదేశ్) సెంట్రల్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి, సైబరాబాద్ (శంషాబాద్ ట్రాఫిక్ డివిజన్) అసిస్టెంట్ కమిషనర్ పరికే



మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాం. చిత్రంలో వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి తదితరులు

నాగభూషణం, 2018 ప్రపంచ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ బంగారు పతక విజేత మస్కు ప్రవీణ్ కుమార్ తదితరులు అంబేడ్కర్ వర్సిటీ గొప్పతనం గురించి మాట్లాడారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ జి.పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్, ఎల్.విజయ కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు.

13/04/2025 | Hyderabad (Hyderabad) | Page : 16
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ



పూర్వ విద్యార్థులే అనుసంధానకర్తలు

• ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి • ఆటో నడుపుకునే తనకు వర్శిటీ జీవితాన్నిచ్చింది • సింగరేణి సీఎండీ బలరాం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: అంబేద్కర్ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులు అనుసంధానకర్తలని, అటు వర్సిటీకి, ఇటు సమాజానికి పాటు పడుతున్నారని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ఘంటా చక్రపాణి అన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం ఏఏఏఓయూ ఆధ్వర్యంలో సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా ప్రపంచ పూర్వ విద్యార్థుల సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆటో నడుపుకునే తనకు అంబేద్కర్ ఓపన్ వర్సిటీ కొత్త జీవితాన్ని ఇచ్చిందని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం అన్నారు.

13/04/2025 | Hyderabad | Page : 2
Source : https://epaper.prabhanews.com

సాక్షి

రాజ్యాంగం పదిలంగా ఉంటేనే హక్కులకు రక్షణ

● మంత్రి పొన్నం ప్రభాకర్



సామాజిక సాధికారత ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

బంజారాహిల్స్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో సామాజిక సాధికారత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 5న ప్రారంభమైన ఉత్సవాలు సోమవారం ముగియనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా అన్ని హక్కులను యథావిధిగా పొందాలంటే భారత రాజ్యాంగం పది కాలాల పాటు నిలవాలన్నారు. ఏప్రిల్‌లో మహానుభావులు బాబూ జగ్జీవన్‌రామ్, జ్యోతిబా ఫూలే, బాబా సాహెబ్ అంబేడ్కర్ జన్మించిన నెల అని, ఈ ముగ్గురూ సామాజిక న్యాయానికి సంబంధించి దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఘంటా చక్రపాణి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యూనివర్సిటీ స్ఫూర్తిని యావత్ తెలంగాణలోని విద్యార్థి లోకానికి, సమాజానికి చాటుతున్నారని పేర్కొన్నారు. అంబేడ్కర్ యూనివర్సిటీ అనేక మంది పట్టభద్రులు కావడానికి ఉపయోగపడిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు కేటాయించారని తెలిపారు. భారత పౌరుడిగా రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

14/04/2025 | Hyderabad (Hyderabad) | Page : 12
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి: మంత్రి పొన్నం

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 'భారత రాజ్యాంగ పీఠిక'ను ఉద్యోగులు, విద్యార్థులతో మంత్రి పఠనం చేయించారు. రాజ్యాంగ రక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. పోరాడి సాధించిన హక్కులను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వర్సిటీ వీసీ ప్రొ. చక్రపాణి



కార్యక్రమంలో మంత్రి పొన్నం, వర్సిటీ వీసీ ఆచార్య ఘంటా చక్రపాణి

మాట్లాడుతూ.. ఓపెన్ యూనివర్సిటీ కొత్త భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని, వాటిని త్వరలో విడుదల చేసేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ సందర్భంగా మంత్రిని వర్సిటీ బీసీ ఉద్యోగుల సంఘం ఉద్యోగులు సన్మానించారు.

Date : 14/04/2025 EditionName : GREATER HYDERABAD PageNo : 09

సూర్య
www.suryaa.com
14 Apr 2025 - Page 1

రాజ్యాంగం అంటే

కనబడని రక్ష

- రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే మన హక్కులు ఏ విధంగా కోల్పోతామో మనమంతా తెలుసుకోవాలి
- ఓపెన్ యూనివర్సిటీ లో సామాజిక సాధికారత ఉత్సవాల్లో మంత్రి పొన్నం



రాజ్యాంగం గురించి మనకు ఎలాంటి సంరక్షణ ఇస్తుంది రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే మరిస్తే మన హక్కులు ఏ విధంగా కోల్పోతామో మనమంతా రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం . అనంతరం భారత రాజ్యాంగ పీఠికను ప్రొఫెసర్లు, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చెపించిన మంత్రి పొన్నం. కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంట చక్రపాణి, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

3 లో

సూర్య
www.suryaa.com
14 Apr 2025 - Page 1

భారత రాజ్యాంగాన్ని

పరిరక్షించుకోవాలి

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉద్యోగులు, విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠికా పఠనం చేయించిన మంత్రి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న 'సామాజిక సాధికారత ఉత్సవాల్లో' భాగంగా ఆదివారం డా. బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పరిపాలన భవనం వద్ద "భారత రాజ్యాంగ పీఠికను ఉద్యోగులు, విద్యార్థులు చేత మంత్రి పఠనం చేయించారు. రాజ్యాంగ రక్షణకు కట్టుబడి మరిన్ని

సూర్య
www.suryaa.com
14 Apr 2025 - Page 3

కనబడని రక్ష రాజ్యాంగం

- రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే మన హక్కులు ఏ విధంగా కోల్పోతామో మనమంతా తెలుసుకోవాలి
- భారత పౌరునిగా రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి
- ఓపెన్ యూనివర్సిటీ లో సామాజిక సాధికారత ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాజ్యాంగం అంటే మనకు కనబడని రక్ష. రాజ్యాంగం గురించి మనకు ఎలాంటి సంరక్షణ ఇస్తుంది రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే మరిస్తే మన హక్కులు ఏ విధంగా కోల్పోతామో మనమంతా రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం . అనంతరం భారత రాజ్యాంగ పీఠిక ను ప్రొఫెసర్లు ,విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చెపించిన మంత్రి పొన్నం . కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంట చక్రపాణి, ప్రొఫెసర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. స్వాతంత్ర్యం పోరాటంలో మనమంతా పాల్గొనలేదు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాం.. ప్రజాస్వామికంగా చేక వాన్నంగా రాజ్యాంగ పరరక్షణ ఉద్యమం జరుగుతుంది. ప్రజాస్వామ్యం నిలవాలంటే ప్రజలు స్వేచ్ఛగా అన్ని హక్కులను ఏదాదిగా పొందాలంటే భారత రాజ్యాంగం 10 కాలం పాటు నిలవాలి. తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ నెలలో మహనుభావులు బాబు జ్యోతిరావ్ ఫూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ లు జన్మించిన నెల. ఈ ముగ్గురు సామాజిక న్యాయానికి సంబంధించి దేశంలో విప్లవాత్మక మార్పులు ప్రజాస్వామ్యంలో తీసుకొచ్చారు. 10 రోజులూ సామాజిక సాధికారత ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంట చక్రపాణి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యూనివర్సిటీ స్థాయిని యూనివర్సిటీ లోని విద్యార్థి లోకానికి సమాజానికి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. వారికి హృదయపూర్వక అభినందనలు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అనేక మంది పట్టభద్రులు కావడానికి ఉపయోగపడింది. ఇప్పుడు చదువుతున్న వారికి అనేక రకాలుగా శిక్షణ ఇచ్చి ఉపయోగపడుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు కేటాయించారు. ప్రభుత్వ ప్రతినిధిగా హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి గా వారిధిగా నన్ను ఉపయోగించుకోవచ్చు. అంబేద్కర్ పేరు మీద ఉన్న యూనివర్సిటీ స్థూర్తి పొందాలి. యూనివర్సిటీ సేవలు భవిషత్ లో మరింత ఉపయోగించుకోవాలి. మనం రాజ్యాంగాన్ని రక్షించుకుంటాం.. రాజ్యాంగానికి ఎలాంటి ఆపద రానివ్వం. భారత పౌరునిగా రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు.

సాక్షి

అంబేడ్కర్ మార్గంతోనే సమ సమాజ స్థాపన



అంబేడ్కర్ యూనివర్సిటీలో వీసీ ఘంటా చక్రపాణి తదితరులు

సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ కత్తి పద్మారావు

బంజారాహిల్స్: సమ సమాజ స్థాపనకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాల్సిందేనని ప్రఖ్యాత కవి, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ కత్తి పద్మారావు పేర్కొన్నారు. డాక్టర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న 'సామాజిక సాధికారత' ఉత్సవాల్లో భాగంగా సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం జ్ఞానవనంలోని అంబేడ్కర్ విగ్రహం, పరిపాలనా భవనం వద్ద ఘనంగా పుష్పాంజలితో నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మారకోపన్యాసంలో కత్తి పద్మారావు ముఖ్యఅతిథిగా హాజరై 'అంబేడ్కర్ సమకాలీన దర్శనం' అంశంపై ఆన్‌లైన్ ద్వారా ఉపన్యాసం చేశారు. అంబేడ్కర్ కుల వ్యవస్థను చాలా దగ్గర నుంచి చూశారని, కుల వివక్షతకు గురయ్యారన్నారు. నేటికీ విద్య, ఉద్యోగాల్లో కులం పేరుతో వివక్షతను చూస్తున్నామన్నారు. అంబేడ్కర్ చెప్పిన కుల రహిత, కులాల రద్దు సిద్ధాంతం ఇంకా పూర్తి కాలేదన్నారు. సమానత్వం కోసం పోరాటం ఇప్పటికీ కొనసాగుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యాప్తికి, పేదల అభ్యున్నతికి అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ చేస్తున్న కృషిని వివరించారు. యూనివర్సిటీ అకడమిక్ డైరెక్టర్ పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ విజయ కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, బోజు శ్రీనివాస్, పలు విభాగాల డైరెక్టర్లు, డీన్లు సుధారాణి, ఆనంద్ పవర్, వడ్డాణం శ్రీనివాస్, పల్లవీ కాబ్డే, రవీంద్ర నాథ్ సోలోమన్, వెంకటరమణ, రజనీ, బానోత్ దర్మా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

हिन्दी मिलाप

शैक्षिक मूल्यों को बढ़ावा दें विश्वविद्यालय : केशव राव

हैदराबाद, 14 अप्रैल (मिलाप ब्यूरो)

डॉ. बी.आर. अंबेडकर विश्वविद्यालय में आज सामाजिक अधिकारिता सप्ताह का समापन समारोह आयोजित किया गया। कार्यक्रम के मुख्य अतिथि तेलंगाना सरकार के सलाहकार तथा राज्यसभा सदस्य के. केशव राव थे।

प्राप्त जानकारी के अनुसार, के. केशव राव ने कार्यक्रम को संबोधित करते हुए कहा कि विश्वविद्यालयों को शैक्षिक मूल्यों को बढ़ावा देना चाहिए। सार्वभौमिक शिक्षा प्रणाली और विश्वविद्यालयों को अकुशल श्रमिकों को कौशल प्रदान करने के प्राथमिक उद्देश्य से डिजाइन किया गया। यह सुझाव दिया गया कि शैक्षिक मूल्यों को बढ़ावा देते हुए सभी को उच्च स्तर की उच्च शिक्षा प्रदान की जानी चाहिए। अंबेडकर विश्वविद्यालय की प्रगति की सराहना करते हुए उन्होंने आशा जताई कि आने वाले दिनों में यहां तकनीकी शिक्षा के पाठ्यक्रमों का और अधिक विस्तार होगा। कौशलपरक पाठ्यक्रम न केवल विद्यार्थियों को रोजगार उपलब्ध कराएंगे बल्कि उन्हें सफल उद्यमी बनने में भी मदद करेंगे।



ब्राउ में सामाजिक अधिकारिता सप्ताह के समापन समारोह को संबोधित करते के. केशव राव।

अवसर पर विश्वविद्यालय के कुलपति प्रो. घंटा चक्रपाणि ने कहा कि राज्य सरकार के सहयोग से विश्वविद्यालय को अगले तीन दशकों तक चलाने के लिए बुनियादी ढांचे के निर्माण की योजना बनाई गई है और उन्हें खुशी है कि सरकार ने इसे मंजूरी दे दी है। इससे हमारी जिम्मेदारी और अधिक बढ़ गई है। उन्होंने कहा कि आने वाले दिनों में कौशल पाठ्यक्रम शुरू करने की योजना बनाई गई है। इसके लिए कुछ प्रसिद्ध औद्योगिक संस्थानों के साथ समझौता ज्ञापन पर हस्ताक्षर किए जाएंगे। कार्यक्रम में विश्वविद्यालय की अकादमिक निदेशक प्रो. जी. पुष्पा चक्रपाणि, रजिस्ट्रार डॉ. एल. विजया कृष्ण रेड्डी, विभिन्न विभागों के निदेशक, डीन, प्रमुख, शैक्षणिक तथा गैर-शैक्षणिक कर्मचारी, विभिन्न सेवा संघों के प्रतिनिधि एवं अन्य उपस्थित थे।

अवसर पर विश्वविद्यालय के अनुबंधित संकाय सदस्यों ने केशव राव से उन्हें स्थायी कर्मचारी के रूप में नियुक्त करने के लिए तेलंगाना के मुख्यमंत्री से चर्चा करने की अपील। इस पर केशव राव ने सकारात्मक प्रतिक्रिया देते हुए कहा कि वे इस मुद्दे को सरकार के ध्यान में अवश्य लाएंगे। कार्यक्रम में सामाजिक सशक्तिकरण सप्ताह के अंतर्गत आयोजित विभिन्न प्रतियोगिताओं के विजेताओं को पुरस्कृत किया गया।

Hindi Milap Edition
Apr 15, 2025 Page No. 3
Powered by: erelego.com

ఈనాడు
epaper.eenadu.net

విద్యా విలువలను పెంపొందించాలి: కేకే



ప్రసంగిస్తున్న కె.కేశవరావు

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: విద్యా విలువలను పెంపొందిస్తూ అందరికీ ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలని ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు సూచించారు. జూబ్లీహిల్స్‌లోని అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సామాజిక సాధికారత వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నైపుణ్యం లేని కార్మికుల కోసం సార్వత్రిక విద్య వ్యవస్థ, విశ్వవిద్యాల యానికి ఆనాటి మంత్రి హోదాలో రూపకల్పన చేశామని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో మరింత విస్తరించి సాంకేతిక విద్యా కోర్సులతో ముందుకెళ్లాలని, నైపుణ్య కోర్సులు విద్యార్థు లకు ఉపాధి కల్పించడమే కాకుండా వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఉపయో గపడాలని ఆయన ఆకాంక్షించారు. వీసీ ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. ఏటా 10 వేల మంది విద్యార్థులను నైపుణ్య వంతులుగా తయారు చేయనున్నట్లు వెల్లడిం చారు. విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ జి. పుష్పాచక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్.విజయకృ ష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. సామాజిక ఉద్యమకారులు డా.కత్తి పద్మారావు ఆన్‌లైన్ ద్వారా ఉపన్యసించారు.

అలరించిన గోరటి ఆటపాట

వర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం, యారో అడ్వర్టయిజింగ్ సంస్థ సంయుక్తంగా ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఆధ్వర్యంలో 'గోరటి పాట' సంగీత సంధ్య కార్యక్రమాన్ని యూనివర్సిటీ లోని భవనం వెంకట్రాం ఆడిటోరియంలో నిర్వహించారు. గోరటి వెంకన్న ఆటపాటలతో ఆడిటోరియం దద్దరిల్లింది. మీడియా అకా డమీ మాజీ ఛైర్మన్ అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టు కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

Date : 15/04/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

ABN ఆంధ్రజ్యోతి

విద్యా విలువలు పెంపొందించాలి

ప్రభుత్వ సలహాదారు డా. కె.కేశవరావు



ప్రసంగిస్తున్న కేశవరావు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): విద్యా విలువ లను పెంపొందిస్తూ అందరికీ ఉన్నతవిద్యను అందించాలని బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యాపక బృందానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా. కెకేశవరావు సూచించారు. విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన 'సామాజిక సాధికారత వారోత్సవాల' ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నైపుణ్యం లేని కార్మికుల్లో నైపుణ్యాన్ని తీర్చిదిద్దాలనే ప్రాథమిక లక్ష్యంతో సార్వత్రిక విద్యావ్యవస్థ విశ్వవిద్యా లయానికి ఆనాటి మంత్రి హోదాలో రూపకల్పన చేశామని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో వర్సిటీ విస్తరించి సాంకేతిక విద్యా కోర్సు లతో మరింత ముందుకువెళ్లాలని ఆయన కోరారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కొన్ని ప్రఖ్యాత పారిశ్రామిక సంస్థలతో అవగాహన ఒప్పం దాలు చేసుకుంటున్నట్లు తెలిపారు. తద్వారా ప్రతి ఏటా 10వేల మంది విద్యార్థులను నైపుణ్య విద్యావంతులుగా తయారు చేయను న్నట్లు వివరించారు. కార్యక్రమంలో వర్సిటీ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్.విజయ కృష్ణారెడ్డి, పలు విభాగాల డైరెక్టర్లు, డీన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందిం చిన రెండు డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. సాంస్కృతిక క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వర్సిటీ ఒప్పంద అధ్యాపకులు డా. కె. కేశవరావును కలిసి తమను శాశ్వత ఉద్యోగులుగా నియమించేలా సీఎంతో మాట్లాడి ఒప్పించాలని కోరారు. ఆయన స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్తానని హామీ ఇచ్చారు.

ఆకట్టుకున్న 'గోరటి పాట'



పాట పాడుతున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

సామాజిక సాధికారత వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో 'గోరటి పాట' సంగీత సంధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఆట, పాటలతో యూనివర్సిటీ ప్రాంగణం దద్దరిల్లింది. కార్యక్రమంలో సీనియర్ సంపాదకులు డా. కె.శ్రీనివాస్, మీడియా అకాడమీ మాజీ ఛైర్మన్ అల్లం నారాయణ, కవులు, సాహిత్యవేత్తలు, రచయితలు, ఉద్యో గులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
15 Apr 2025 - Page 6

ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సమ సమాజ స్థాపనకు రాజ్యంగా నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాల్సిందే అని ప్రఖ్యాత కవి, సామాజిక ఉద్యమకారులు,డా. కత్తి పద్మా రావు పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న 'సామాజిక సాధికారత ఉత్సవాల్లో' భాగంగా సోమవారం డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతిని సందర్భంగా విశ్వవిద్యాలయంలో జ్ఞానవనం లోని అంబేద్కర్ విగ్రహం, పరిపాలన భవనం వద్ద ఘనంగా పుష్పాంజలితో నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన డా. బి. ఆర్. అంబేద్కర్ స్మారకోపన్యాసంలో కవి, రచయిత, సామాజిక కార్యకర్త డా.కత్తి పద్మారావు ముఖ్య అతిథిగా హాజరై "అంబేద్కర్ సమకాలిన దర్శనం" అంశంపై(గుంటూర్ జిల్లా పొన్నూర్ నుంచి) ఆన్లైన్ ద్వారా ఉపన్యాసం చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యాప్తికి, పేదల అభ్యున్నతికి అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ చేస్తున్న కృషిని వివరించారు. పేదల అభివృద్ధికి పాటు పడుతున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతను అందిస్తోందని, దీంతో తమ భాద్యత మరింత పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా యూనివర్సిటీ వ్యాప్తికి అవసరమైన చర్యలు చేపట్టి ప్రతీ పేద విద్యార్థికి అందుబాటు లో ఉంటామని ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిలుగా విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి,రిజిస్ట్రార్ డా.ఎల్ .విజయ కృష్ణా రెడ్డి, గుంటూరు లోని పొన్నూర్ నుంచి డా, వెంకటేశ్వర్లు, ప్రొ. బోజు శ్రీనివాస్, పలు విభాగాల డైరక్టర్లు, డీన్లు,ప్రొ. సుధారాణి, ప్రొ. ఆనంద్ పవర్, ప్రొ. వద్దాణం శ్రీనివాస్,ప్రొ.పల్లవీ కాబ్డే, ప్రొ. రవీంద్రనాథ్ సోలోమన్,ప్రొ. బోజు శ్రీనివాస్, ప్రొ. పి. వెంకట రమణ, ప్రొ. ఎన్ రజిని, డా. బానోత్ ధర్మా,డా.రమాదేవి, బోధన, బోధనేతర సిబ్బంది, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి

ఓపెన్ యూనివర్సిటీలో గోరటి వెంకన్న పాట

బంజారాహిల్స్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో మహనీయుల జన్మదినోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన 'సామాజిక సాధికారత' వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం, పూర్వ విద్యార్థుల సంఘం, యారో అడ్వర్టయిజింగ్ సంస్థ సంయుక్తంగా సోమవారం సాయంత్రం ప్రజాకవి, ప్రముఖ వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఆధ్వర్యంలో 'గోరటి పాట' సంగీత సంధ్య కార్యక్రమాన్ని యూనివర్సిటీలోని భవనం వెంకట్రాం ఆడిటోరియంలో నిర్వహించారు. యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి, మీడియా అకాడమీ మాజీ



సంగీత సంధ్య కార్యక్రమంలో గోరటి వెంకన్న

చైర్మన్ అల్లం నారాయణ, సీనియర్ సంపాదకులు శ్రీనివాస్, కవులు, సాహిత్యవేత్తలు అవధూత, మొద్దాల విమల, తెలుగు సాహిత్యవేత్త యాకుబ్, యారో అడ్వర్టయిజింగ్ సంస్థ ఎండీ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15/04/2025 | Hyderabad (Hyderabad) | Page : 11
Source : https://epaper.sakshi.com/

సాక్షి

వర్సిటీలు విద్యా విలువలను పెంపొందించాలి

– ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేశవరావు



బంజారాహిల్స్: విద్యా విలువలను పెంపొందిస్తూ అందరికీ ఉన్నత విద్యను ఉత్తమ ప్రమాణాలతో అందించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో మహనీయుల జన్మ దినోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన 'సామాజిక సాధికార'వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 43 సంవత్సరాల క్రితం సార్వత్రిక విద్యను అంకురార్పణ చేసే క్రమంలో భాగస్వామినైన తాను, నేడు అంబేడ్కర్ వర్సిటీ ఎదిగిన క్రమం చూసి చాలా గర్వపడుతున్నానని అన్నారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ విశ్వవిద్యాలయాన్ని మరో మూడు దశాబ్దాలకు సరిపడే విధంగా మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించామని, వాటికి ప్రభుత్వం ఆమోదం వేసిందని అన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ విజయకృష్ణారెడ్డి, పలు విభాగాల డైరెక్టర్లు, డీన్లు పాల్గొన్నారు. కాగా, అంబేడ్కర్ వర్సిటీ ఒప్పంద అధ్యాపకులు కేకేను కలిసి తమను శాశ్వత ఉద్యోగులుగా నియమించేలా ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పించాలని కోరారు. సాయంత్రం ప్రజాకవి, ప్రముఖ వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఆధ్వర్యంలో గోరటి పాట సంగీత సంధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.

Dr. B. R. Ambedkar Open University, Hyderabad

PROGRAMMES ON OFFER (2023-24)

Phone: 040-23680 000 (25 Lines), Web: www.braou.ac.in, www.braouonline.in

(A) Research Programmes

1. **Ph.D: 13 Departments (2018)**

   English, Education, Economics, History, Political Science, Public Administration, Sociology, Commerce, Mathematics, Physics and Chemistry

(B) Master's Programmes

1. M.A. Economics (Telugu Medium:1994)
2. M.A. History (Telugu Medium:1995)
3. M.A. Political Science (Telugu Medium:1993)
4. M.A. Public Administration (Telugu Medium:1993
5. M.A. Sociology (Telugu Medium: 2002)
6. M.A. Journalism and Mass Communication (English Medium: 2018)
7. M.Sc. Psychology (English Medium: 2009)
8. M.A. English (2003)
9. M.A. Hindi (2008)
10. M.A. Telugu (2008)
11. M.A. Urdu (2010)
12. M.Sc. Mathematics (English Medium:1993)
13. M.Sc. Applied Mathematics (English Medium:1993)
14. M.Sc. Botany (English Medium:2008)
15. M.Sc. Chemistry (English Medium:2008)
16. M.Sc. Environmental Science (English Medium:2008)
17. M.Sc. Physics (English Medium:2008)
18. M.Sc. Zoology (English Medium:2008)
19. M.Com. (English Medium:2003)

(C) Diploma Programmes

1. Diploma in Writing for Mass Media in Telugu (1996)
2. Diploma in Environmental Studies (English Medium:1996)
3. Diploma in Human Rights (English Medium:2000)
4. Diploma in Women's Studies (English Medium:2001)
5. Diploma in Culture & Heritage Tourism (English Medium:2011)
6. Advanced Diploma in Marketing Management (English Medium:2022)
7. Advanced Diploma in Financial Management (English Medium:2022)
8. Advanced Diploma in Human Resource Management (English Medium:2022)
9. Advanced Diploma in Operations Management (English Medium:2022)
10. Diploma In Psychological Councelling (English Medium:2023)

(D) Professional Programmes (Post Bachelor's Level)

1. Master's Degree in Business Administration (English Medium:1993)
2. Master's Degree in Business Administration (Hospital and Health Care Management) (English Medium:2008)
3. Master's Degree in Library & Information Science (English Medium:1998)
4. Bachelor's Degree in Library & Information Science (English Medium:1985, Telugu Medium:2003)
5. Bachelor's Degree in Education (Telugu Medium:2008)
6. Bachelor's Degree in Education (Special Education) (English & Telugu Medium:2009)

(E) Bachelor's Degree Programmes

1. Bachelor of Arts (Telugu and English Media:1983, Urdu Medium:1995)
2. Bachelor of Commerce (Telugu and English Media:1983)
3. Bachelor of Science (Telugu and English Media: 1983, Urdu Medium:1996)


(F) Certificate Programmes

1. Certificate Programme in Food and Nutrition (Telugu Medium:1989)
2. Certificate Programme in Literacy and Community Development (Telugu Medium : 2011)
3. Certificate Programme in N.G.O. Management (Telugu Medium : 2011)
4. Certificate Programme in Early Childhood Care and Education (English Medium : 2011)

Note: Years in parentheses indicate the year of launching of the programme



13th April, 2025
Round Table



13th April, 2025
Ambedkar Film



13th April, 2025
Reading of Indian Constitution Preamble




14th April, 2025
Ambedkar Garlanding



14th April, 2025
Ambedkar Lecture



14th April, 2025
Gorati Pata



డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
ప్రొ. జి. రాం రెడ్డి మార్గ్, రోడ్డు నెం. 46, జూబ్లీహిల్స్
హైదరాబాద్ - 500 033, తెలంగాణ